రహస్య సారంగం!

భీమవరపు పురుషోత్తం

నిర్మానుష్యమైన ప్రాంతం అది—

గేలం కొస బరువుగా అనిపించి, చటుక్కున గేలాన్ని వెలుపలికి లాగాడు ప్రభాకరన్. అరచేతి వెడల్పున వెండిబిళ్ళలా మెరుస్తూన్న చేప గిలగిలా కొట్టుకొంటూ కనిపించింది లావుపాటి దారం చివర. దాన్ని అందుకొని ప్రక్కనే పరిచిన గుడ్డముక్కపై పడేశాడు.

అలాంటివి మరో నాలుగు వున్నాయి అక్కడ. అతడి వద్ద బ్రెడ్ అయిపోయి ఒకగంటా గడిచింది.

దారాన్ని సన్నటి కర్రకు చుడుతూ భారంగా లేచాడు ప్రభాకరన్.

మిలిట్రీ దుస్తుల్లో వున్నాడతడు. చిక్కటి తల విపరీతంగా పెరిగి మాసిపోయి వుంది. గుబురుగా పెరిగిన గడ్డం మీసంలో అతడి చామనచాయ ముఖం చిన్న చిన్న కళ్ళు వింతగా వున్నాయి. పొడవైన, దృఢమైన అతడి దేహం ఫోర్స్‌కి సంబంధించిన వ్యక్తిగా అతడికి

గుర్తింపు నిస్తోంది. అతడి రొమ్ముపై బి. ఎస్. ఎఫ్., (బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్) అన్న అక్షరాలు కనబడు తున్నాయి.

పక్కనే పరిచిన కిట్ లోనుండి పెన్ నైఫ్ తీసాడు ప్రభాకరన్. చేపల్ని చెక్కాడు. రెండు మూడు ఇంకా కదులుతున్నాయి. ముందుగా సిద్ధం చేసుకున్న ఎండు పుల్లల్ని అంటించాడు లైటర్ తో. గాలి పెద్దగా లేక పోవడంవల్ల మంట నిలువుగా పైకి ఎగుస్తోంది.

సన్నటి వైరుకు చేపల్ని గుచ్చి దోరగా కాల్చాడు. బాగ్ లోనుండి చిన్న డబ్బా తీశాడు. ఉప్పుకారం ప్లేవర్ నిచ్చే పౌడర్ ను ఒక్కొక్క చేపపై చల్లుతూ మెల్లగా తిన్నాడు వాటిని....నీళ్ళు తాగి లేచాడు.

కిట్ సర్దుకొని వీపుకు కట్టుకొన్నాడు క్రింద పడున్న గేలంనుండి ఇనుప ముళ్ళతో సహా దారాన్ని తెంపుకొని కిట్ లో పడేసుకొన్నాడు. నేలపై పచ్చగడ్డిలో నల్లగా నిగనిగలాడుతూన్న స్టెన్ గన్ ను అందుకొన్నాడు. మెషిన్ గన్ కన్నా తక్కువ బుల్లెట్ రేంజ్ గల గన్ అది. స్టెన్ గన్ సెక్యూరిటీ ఫోర్స్ విరివిగా వాడే ఆయుధం.

విశాలంగా పడుతున్నాయి అతడి అడుగులు. ఆర్మీ ఫోర్స్ లో సహజంగా వచ్చే పొజిషన్ అతడి నడకలో కనబడుతోంది.

ప్రస్తుతం అతడు నడుస్తూన్నది భారత భూభాగం. అతడికి తెలుసు ఎడంవైపుగా పోతే అక్కడి నుండి దాదాపుగా ఎనిమిది కిలోమీటర్ల దూరంలో పాకిస్తాన్ బోర్డర్ ఎదురౌతుందని!? ప్రతిరోజూ కాల్పులు జరిగే ప్రాంతం అది!

సూటిగా నడకసాగిస్తున్నాడు ప్రభాకరన్. అతడి కళ్ళు మాత్రం చుట్టూ వెదుకుతున్నాయి. పొడవయిన పచ్చటి చెట్లు వాటి చుట్టూ పెనవేసుకొనిపోయిన లతలు ముళ్ళకంపలు దర్శనమిస్తున్నాయి యెక్కడ చూసినా..

పచ్చటి ఆ వాతావరణంలో పక్షులు అరుపులు తప్పితే మరే శబ్దంలేదు. చెరువు దగ్గరలో ఉండటంవల్ల సమీపంలో చాలా దూరం నేలంతా కొద్దిపాటి చెమ్మ దనాన్ని కలిగి వుంది.

ఊపిరి పీల్చడం మాని చెవులు నిక్కరించాడు ప్రభా కరన్. అతడి కుడిచేతి వేళ్ళు స్టెన్‌గన్‌ను తడుము తున్నాయి. చుట్టూ గోడలా అలుముకొన్న చెట్లచాటు నుండి, దూరంగా సన్నటి శబ్దం వినబడుతూంది.

క్షణంలో రిలీఫ్ అయ్యాడు. దగ్గరయి కొద్దిశబ్దాన్ని గ్రహించాడు ప్రభాకరన్. అతడి ముఖం విప్పారింది కొద్దిగా. రెండురోజులుగా వెదుకుతున్నాడతడు తన సహచరుడి కోసం.

ట్రక్కు శబ్దాన్నిబట్టి చెట్ల మధ్యనుండి కదిలాడు. అతడి చేయి మాత్రం గన్ పైనే స్థిరంగా వుంది.

కాసేపటికి ప్రభాకరన్‌కి సందేహం తొలగిపోయింది. ముందుకి కదిలాడు. కొంతదూరానికి చెట్లు అంత మయ్యాయి — దూరంలో తాటితోపు ప్రక్కనుండి దూసుకొని వస్తూంది ముదురు సిమెంట్ రంగు మిలటరీ ట్రక్కు.

2

స్టెన్‌గన్ పైకి పేల్చాడు. నిలబడ్డాడు. ఎదురుగా ట్రక్కు క్రమంగా దగ్గరయింది! లోపల ఒకే మనిషి వున్నాడు డ్రైవ్ చేస్తూ. "తంగా.........!" బిగ్గరగా

అరిచాడు ప్రభాకరన్ గొంతెత్తి.

ట్రక్కు దుమ్మురేపుకుంటూ వచ్చి ఆగింది. "హలో హై ఫ్రెండ్?" తెల్లబోతూ జీపు దిగాడు తంగరాజా. అతడి ఆర్మీ దుస్తులు దుమ్ముకొట్టుకుపోయి వున్నాయి.

ప్రభాకరన్ ముందుకు కదిలి తంగరాజాను భుజాల వరకూ వాటేసుకున్నాడు ఆనందంగా.

"నిన్ను మళ్ళీ చూస్తాననుకోలేదు.... వెరీ లక్కీ!" అన్నాడు ఆప్యాయంగా తంగరాజా భుజం తట్టి. కొద్దిపాటి దుమ్ము రేగింది, తంగరాజా భుజం పైన.

"వాళ్ళిద్దర్నీ కోల్పోయినా మనం తిరిగి కలిసినందుకు చాలా హేపీగా వుంది" తన సంతోషాన్ని ప్రకటించాడు తంగరాజా.

"మన సామాను కొంతయినా మిగిలిందా?" అడిగాడు ప్రభాకరన్ ట్రక్కును పరిశీలిస్తూ.

తంగరాజా చెప్పాడు. "శత్రువుల దాడి తర్వాత వాళ్ళు ఈ ట్రక్కు తగలబెట్టేసేవారే! కానీ అక్కడే మనల్ని అదృష్టం ఆదుకుంది. ట్రక్కు రాడర్ స్థావరాల వెనుకనున్న ఒండ్రుమట్టి గోతులలో పడిపోవడంవల్ల వాళ్ళు దీనిసంగతి పట్టించుకోకుండా వెళ్ళిపోయారు....

....గోతిలో పడిన ట్రక్కు పొజిషన్‌లోనే వుండటంవలన తర్వాత నేనొక్కడిని కష్టపడి దీన్ని వెలుపలికి నడుపుకుంటూ వచ్చాను. మన సామాను కొద్దిగా మిగిలింది. చాలావరకూ బ్రేక్ అయిపోయింది!"

"గుడ్ లక్!" అన్నాడు ప్రభాకరన్. మళ్ళీ అన్నాడు "శత్రువులు మనల్ని ఎటాక్ చేసింది, మన రాడార్ స్థావరాల వెనుక అంటే ఈ దిశ" చేత్తో తనముందు నడిచినవైపు చూపాడు ప్రభాకరన్. "రెండు ట్రక్కుల

నిండా ఉన్నవాళ్ళు. ఇరవై మందికి పైనే వుండొచ్చు. మిత్రుల చావు నన్ను బాగా క్రుంగదీసింది ...

....సారి మనం రహస్యాన్ని శోధించడంకంటే యెదురు దాడికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. అలా గయితే మన పని సానుకూలమవడానికి అవకాశంకూడా వుంటుంది....”

శంకర్‌రాజు అంగీకారంగా చూశాడు. క్షణాల్లో ఇద్దరూ ఎక్కిన జీపు క్రింద రాళ్ళను నలగ్గొడుతూ సాగి పోయింది!

ఇండియా—పాకిస్తాన్ బోర్డర్‌లో విరివిగా కాల్పులు జరుగుతున్న ప్రాంతం అది! ఎన్నో మైళ్ళ పొడవున్న సువిశాలమైన బోర్డర్‌లో అధిక సంఖ్యలో అల్లర్లు జరుగు తున్న ప్రాంతం అదే! అందుకు ప్రధాన కారణం పాకిస్తాన్ సైనికుల కవ్వింపు చర్యలు. అంతకంటే ముఖ్యమైన కారణం! తరచుగా పాకిస్తాన్ సైనికులు బోర్డర్ దాటి భారత భూభాగంలో ప్రవేశించడం!?!

సమస్యను అంతర్లీనంగా పరిశీలించడానికి, వీలయితే పరిష్కరించడానికి బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్‌ను నియ మించింది ప్రభుత్వం. ప్రథమ చర్యగా బి.ఎస్.ఎఫ్. ప్రభాకరన్, శంకర్‌రాజు—మరో ఇద్దరు ఆరితేరిన యోధుల్ని రంగంలో ప్రవేశ పెట్టింది.

పాకిస్తాన్ సైనికుల మూకుమ్మడి దాడి ఫలితంగా ఇద్దరు బి.ఎస్.ఎఫ్. ఏజంట్లు మరణించడం జరిగింది.

• • •

అనంతమైన ఆకాశాన్ని అందుకోవడానికి ప్రయత్ని స్తున్నట్టున్న ఎత్తయిన పర్వతాల క్రింద సన్నటి మార్గంలో ప్రయాణిస్తోంది ట్రక్కు. సంధ్య చీకట్లు

ముసురుకొంటున్నాయి. హెడ్ లైట్ల కాంతిలో దారి అస్పష్టంగా కనబడుతూంది.

తంగరాజు గంభీరత కలసిన మౌనంతో డ్రైవ్ చేస్తున్నాడు. నిద్ర సరిగ్గా లేక ఇద్దరి కళ్ళూ ఎర్రగా మండుతున్నాయి.

చీకట్లు నిరపడ్డాయి. నడుస్తున్న ట్రక్కు ముందు కొద్దిపాటి మార్గం తప్ప, మిగతాదంతా చిక్కటి చీకటి ఏర్పడింది.

అప్పుడాలోచిస్తున్నారు ఇద్దరూ. విశ్రాంతి తీసుకొనే మార్గం గురించి....దూరంగా చూస్తున్న ప్రభాకరన్ ఉలిక్కిపడ్డాడు. భారంగా ఊపిరి పీల్చుకొని అరిచాడు "తంగా! స్టాప్ ది వెహికల్ అండ్ ట్రక్కు—క్విక్!"

అతడి మాట పూర్తయ్యేసరికి ట్రక్కు నిలిపి వేశాడు తంగరాజు, లైట్సు ఆఫ్ చేసి.

"అటు చూడు....!" జాగ్రత్తగా చూపాడు కుడిచేతి వయిపు.

ఊపిరి బిగబట్టి ప్రభాకరన్ చూపినవైపు చూస్తూండి పోయాడు తంగరాజు!?

3

అగ్గిపుల్ల వెలిగించినట్టు చిటికెడు కాంతి కనిపిస్తూంది దూరంగా!!

తంగరాజు గొణిగాడు "అక్కడ మన ఆర్మీ సైనికులెవరూ వుండడానికి వీలులేదు—వుంటే ముందుగానే మనకు ఇన్ఫర్మేషన్ అంది వుండేది...వాట్స్ ది హెల్-వాళ్ళెవరంటావా?!"

"రిస్కు తీసుకొందాం!" ప్రభాకరన్ స్టెన్‌గన్ పై చేయి వేశాడు.

ఆశ్చర్యం నుండి తేరుకొని ముఖంతో ప్రభాకరన్ వైపు చూసి కదిలాడు తంగరాజా. స్టీరింగ్ కి తగిలించిన తన గన్ అందుకొన్నాడు!

ఇద్దరూ క్రిందికి దిగారు. చల్లగాలి మంచులా స్పృశిస్తూంది ఇద్దర్నీ. వాళ్ళ శరీరాలు వణికాయి. కళ్ళు చికిలించుకొని ముందు దారిని అతి జాగ్రత్తగా గమనించి నడుస్తున్నారు ఇద్దరూ.

వరుసక్రమంలో మొక్కలు నాటినట్టు క్రింద వరుసగా పడివున్నాయి చిన్న చిన్న గుండ్రపాటి బండరాళ్ళు. కాస్త అజాగ్రత్తగా అడుగులు వేస్తే బూటు లోపలవున్న మునివేళ్ళకు రాళ్ళు కొట్టుకొంటున్నాయి.

అక్కడి దృశ్యం పూర్తిగా కనబడకపోయినా వెలుగు మాత్రం పెద్దది కాసాగింది క్రమంగా!?

ఇప్పుడొక ఆకారం కనిపిస్తూంది!

పూర్తిగా శిధిలమైన రాతిగుడిని గుర్తించారు. ఆ వెలుగు గుడి లోపలినుండే వస్తూంది! "తంగా! బికేర్ ఫుల్" హెచ్చరించాడు ప్రభాకరన్. ఇద్దరి ముఖాలు చెమటతో తడిశాయి.

గుడిని పూర్తిగా సమీపించారు. అదృష్టవశాత్తూ గుడి చుట్టూ చెట్లు అక్కడక్కడ గజిబిజిగా అల్లుకొన్న పొదలతో వున్నాయి. వాటి చాటున ఆగారు వాళ్ళిద్దరూ.

కాంతి తప్ప మనుషులెవరూ కనిపించడంలేదక్కడ!!

కాసేపటికి ఏవో మాటలు వినిపించసాగాయి లోపలి నుండి. భాష ఉర్దూలో వుండడంతో ముఖ ముఖాలు చూసుకొన్నారిద్దరూ వెంటనే! వాళ్ళ అనుమానం ఇక వేరే సందేహాలు లేకుండా బలపడింది!

గుడి ఆకారం పూర్తిగా తెలియకపోయినా లోపల

అమర్చిన ఫ్లడ్ లైట్ వల్ల, అంత కాంతి వస్తూందని గ్రహించారు. అంతలో అకస్మాత్తుగా నలుగురు వ్యక్తులు లోపలి నుండి వచ్చారు! శిధిలమైన గుడి ప్రాంగణం మసక కాంతిలో నిలబడి ఏదో మాట్లాడుకోసాగారు వాళ్ళు.

ముందున్న ఇద్దరూ పాకిస్తాన్ ఆర్మీ ఆఫీసర్లని చూడగానే తెలుస్తూంది. వెనుక రైఫిల్స్ ధరించి ఉన్నవాళ్ళు గార్డ్స్.

ఆఫీసర్లలో ముందున్న వయసుమళ్ళిన వ్యక్తిని గుర్తుపట్టారు ప్రభాకరన్, తంగరాజా. తెల్లబోయారిద్దరూ అతడిని చూసి!

ఇజాజ్ ఖాన్ అతడు. అస్తవ్యస్తంగా వుండే పిల్లి గడ్డంతో వ్యారంగా వుంటాడతను. పాకిస్తాన్ సైనిక రాజకీయాలలో అతడి పేరే ఎక్కువ వినిపిస్తూంది.

"మైగాడ్! ఇదేదో పెద్ద ఫ్రాడ్‌లావుంది!" సన్నగా గొణిగాడు తంగరాజా.

సాక్షాత్తూ ఇజాజ్ ఖాన్ దానిని దగ్గరుండి ఆపరేట్ చేస్తున్నాడంటే దాని వెనుక ఎంత ప్రమాదం దాగి ఉందోనని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు ప్రభాకరన్.

ఇంతలో లోపలినుండి మరో నలుగురు సైనికులు ఆయుధాలతో వెలుపలికి వచ్చారు. ఖాన్ వాళ్ళతో ఏదో ఉర్దూలో చెప్పాడు. ఉర్దూ స్పష్టంగా వచ్చిన ప్రభాకరన్ - తంగరాజా అది విన్నారు! 'పరిస్థితులు భద్రంగా కాపాడ'మని చెప్పాడంతే ఇజాజ్ ఖాన్ వివరంగా ఏదీ చెప్పకపోవడం, ఇద్దరికీ కొద్ది నిరాశ కలిగించింది.

తర్వాత నలుగురూ కదిలారు. అక్కడ చెట్లగుబురులో చీకటిలో ఆగివున్న ట్రక్కులో కూర్చున్నారు. మరు

క్షణం అది స్టార్టయి, మలుపు తిరిగి వెళ్ళిపోయింది శబ్దం చేసుకొంటూ.

వెనుక వచ్చిన నలుగురు సైనికులు ట్రక్కు కనుమాపు మేర దాటేవరకూ చూసి, తిరిగి లోపలికి వెళ్ళిపోయారు వడివడిగా.

సరిగ్గా రెండు క్షణాలాగి నిశ్శబ్దంగా కదిలారిద్దరూ. శిథిలావస్థలో పైన విరిగిపోయిన రాతిగోడను సమీపించారు. క్రింద నేలంతా గలీజుగావుంది. విష కీటకాలు నివసించడానికి పూర్తి అవకాశం వున్నట్టనిపిస్తూంది.

విరిగిన బండరాతిమీద ఎక్కి ప్రభాకరన్ జాగ్రత్తగా లోపలికి తొంగి చూశాడు, వెలుతురు ముఖంమీద పడకుండా!!

అతడి ముఖం ఆశ్చర్యంతో భయంతో విచ్చుకొంది....??

4

తెల్లవారింది—

ప్రభాకరన్‌కి ముందు మెలుకువ వచ్చింది. మెల్లగా కళ్ళు నులుముకొని. భారంగా ఆవులించాడు. ముందు సీటులో నిద్రపోతున్నాడు తంగరాజు. లేపాడు. "తంగా! కమాన్ క్విక్....ఎలర్టు టు ది డ్యూటీ!"

ఒక కొండ అడుగుభాగాన ఎత్తైన అంచులా వున్న చోటు. లోపలివైపు ఆపివుంది ట్రక్కు. ఇద్దరూ కాలకృత్యాలు తీర్చుకొని తయారయ్యారు. మిగిలిన బ్రెడ్ కొద్దిగా తిన్నారు టీ కాచుకొని తాగారు. ఆయుధాలు సర్దుకొని కొండ అంచునుండి వెలుపలికి వచ్చారు.

దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో గుడిసె

సంబంధించిన కొద్దిపాటి ఆకృతి అస్పష్టంగా కనబడుతూంది. చుట్టూ కొద్ది దూరం వరకూ రకరకాల చెట్లు పల్చగా అలుముకొన్నాయి.

...రాత్రి గుడిలోపల పాకిస్తాన్ సైనికులు చాలా మంది కనిపించడంతో, పూర్తిగా ఆయుధాలు కలిగిన మందిని ఎటాక్ చేయడం, అప్పటి పరిస్థితిలో అసాధ్యం అనిపించి ఇద్దరూ వెనుదిరిగి వచ్చేశారు....

ట్రక్కులో, తమ స్థావరంతో కనెక్షన్ వున్న వైర్‌లెస్ సెట్. ట్రక్కు వేలీలో పడినప్పుడు బ్రేక్ అయిపోవడంతో — తాము తిరిగి వెళ్ళే ప్రసక్తిలేకుండా నేర్పుగా పాకిస్తానీయుల్ని ఎదుర్కోవడమే వున్న మార్గమని నిశ్చయించుకొన్నారిద్దరూ!

ఆయుధాలు ఎలర్టుగా పట్టుకొని పరిగెడుతున్నట్టు నడుస్తూ గుడి చేరుకొన్నారు

గుడికాడ వాహనాలు ఏమీ లేవు. ఎవరూ వున్నజాడ కూడా కనిపించడం లేదు. ముందు ప్రభాకరన్ వెనగ్గా తంగరాజు గుడి లోపలికి నడిచారు!

లోపల విశాలంగావుంది. కుడిచేతి వైపు రెండు స్తంభాలు సగానికి పై కూలిపోయి వున్నాయి. పై కప్పు పగుళ్ళలోనుండి పీచులాంటి ఏవో మొక్కలు క్రిందికి వ్రేళ్ళాడుతున్నాయి. కొన్ని స్తంభాలు ఇంకా బలంగా వుండడంవల్లే కప్పు నిలబడివుందని గ్రహించాడు ప్రభాకరన్.

తంగరాజు గన్ పొజిషన్‌లో పట్టుకొని చురుగ్గా చుట్టూ కదులుతున్నాడు! ఏ క్షణాన్నయినా శత్రువుల తుపాకులు గర్జించే పరిస్థితి అది!

అటూ ఇటూ వున్న గోడలు పైభాగాన, రాళ్ళ

చాలావరకూ పడిపోవడంతో బయటవున్న చెట్ల సందుల నుండి వెలుతురు లోపలకు స్వేచ్ఛగా పడుతుంది.

పొట్టిగా ఇరుగ్గా కనిపిస్తున్న గర్భగుడి తలుపులపై పడింది ప్రభాకరన్ దృష్టి! చెక్క తలుపులవి. మూసి వున్నాయి. వాటిని సమీపించాడు ప్రభాకరన్. చివికి పోయి ఎండిపోయి రాతి రంగులో కలిసిపోయి ఉన్నాయా తలుపులు. దగ్గరకొస్తేగానీ చెక్కతలుపులని గ్రహించడం కష్టం.

కుడిచేత్తో స్టెన్‌గన్ చంకలో యిరికించుకొని ఎడం చేతిని గడియలేని తలుపులపై వేసి ముందుకు నెట్టాడు.... తేలిగ్గా తెరుచుకొన్నాయవి శబ్దం చేయకుండా!

కొద్దిపాటి చీకటినిండిన చిన్న గర్భగుడిలో ఉబ్బెత్తు ఆకారం కలిగిన రాయి కనిపిస్తూంది ఎదురుగా! వెలుతురు బాగానే వుంది. క్రింద రాతి నేల కూడా శుభ్రంగా వుంది. గర్భగుడి లోపలికి ప్రవేశించారిద్దరూ.

విగ్రహాన్ని దగ్గరగా చూస్తే, దానిపై చెక్కివున్న పెనవేసుకొన్న రెండు సర్పాల ఆకారాలు కనిపించసాగాయి.

క్రింద నేల పరిశుభ్రంగా వుండటమే ప్రభాకరన్‌ని ఆశ్చర్యపరిచింది. శత్రుసైనికులు అందులోనికి ప్రవేశించారన్నది, ఆలోచించనవసరంలేకుండా అర్ధమవుతూంది స్పష్టంగా!?

విగ్రహానికి వెనుక వైపు ఖాళీగా వుంది!

అటువైపు నడిచారు. మూడడుగుల దూరం వుంది విగ్రహం నుండి గోడవద్దకు! సరిగ్గా ఇద్దరి చూపు ఒకే ప్రాంతంమీద పడ్డాయక్కడ!?

నలుపలకలుగా లోపలికి చదునుగావున్న అంగుళం లోతు కలిగిన గొయ్యి!!

ప్రభాకరన్ కదిలాడు. గోతి కేలపై బూటుకాలు వేసి అదుక్కి తట్టి చూసాడు గట్టిగా!

అది కదులుతూందని గ్రహించగానే చటుక్కున కాలు దానిపైనుండి తీసివేసాడు. తర్వాత అడుగుభాగం అలాగే వుంది. ప్రభాకరన్ కాలును మళ్ళీ దానిపైనొక్కి పట్టాడు. అది కదిలింది పక్కకు. ఇద్దరికీ అర్థమయింది!

కాలుతో బలంగా దానిని అదిమాడు ప్రభాకరన్. ఈసారి స్పష్టంగా కదులుతూ పక్కకి జరిగిపోయింది ఆ రాతి పలక!?

క్రింద చిమ్మ చీకటిలో కొద్దికొద్దిగా కనిపిస్తూన్న సన్నటి ఇనుప నిచ్చెనను విభ్రాంతిగా చూస్తూండి పోయారు వాళ్ళిద్దరూ....!!

5

"మైగాడ్! ఏమిటీ అండర్ గ్రౌండ్! దానితో ఏమిటి వాళ్ళకు పని?" తెల్లబోతూ అన్నాడు ప్రభాకరన్ స్వగతంగా.

"ముందు దిగి చూద్దాం....!" ఆసక్తిగా చెప్పాడు తంగరాజా.

జాగ్రత్తగా కదిలాడు ప్రభాకరన్ ముందు. ఇనుప నిచ్చెన ఇద్దరు దిగుతున్నా కదలిక లేకుండా బలంగా వుంది. అది శత్రుసైనికులు కొత్తగా అమర్చినదని అర్థమవుతుంది. రాతిపలక అడుగుభాగాన, చాలావరకూ అరిగిపోయిన గుండ్రటి ఇనుపగుళ్ళు ఉండటం చూశారు. వాటి వల్లనే పలక, ప్రెస్ అయితే ప్రక్కకు జరుగుతుంది.

క్రింద చీకటిలోకి దిగారు. సరిగ్గా పైన వున్న గర్భ గుడి అంత గది ఉన్నట్లు చుట్టూ మసగ్గా కనబడుతూన్న గోడలవలన తెలుస్తూంది.

అప్పటికే కిట్ లోనుండి లైటర్ తీసి వెలిగించాడు తంగరాజా, పరిసరాలు కొద్దికొద్దిగా వెలుగులోనికి రాసాగాయి!

పొడవాటి గోధుమ రంగులో ఉన్న పెట్టెలు ఐదారు రెండు వరసల్లో పేర్చబడి ఉన్నాయక్కడ!

"ఏమిటివి?" అంటూ తడిమి చూశాడు ప్రభాకరన్. తంగరాజా లైటర్ ఎడం చేతిలోనికి మార్చుకుని వాటిని ప్రయత్నించాడు. ప్రత్యేకించి వాటికి తాళంకప్పులవంటి వేమీ లేవు! మూతవేసినట్టున్న భాగాన పైన చిన్న చిన్న రంధ్రాలు నాలుగేసి ఉండటం గమనించారిద్దరూ ప్రతీ పెట్టెకు!

ఆ రంధ్రాలకు మాత్రమే తయారుచేయబడిన తాళాల తోనే వాటిని తెరవడం వీలవుతుంది. ఆర్మీలో అతి ముఖ్యమయిన ఆయుధాలు దాచడానికి మాత్రమే ఉప యోగించి పెట్టెలివి!

చూసిన కాసేపటికే ఇద్దరికీ ఆ విషయం అర్థమయింది. ప్రతీ పెట్టెకు అన్నివైపుల ఎర్రటి రంగులో ప్రమాదాన్ని సూచించే పుర్రె ఎముకల గుర్తులు చిన్నవిగా ముద్రించి ఉండటం గమనించారు!

"ఇవి ప్రమాదకరమైన యేవో ఎక్స్‌ప్లోజివ్స్ అని నిర్ధారణగా తెలుస్తూనే వుంది! వీటితో వీళ్ళేం చేయ బోతున్నారో మాత్రం అగమ్యగోచరంగా వుంది!" సాలోచనా అన్నాడు ప్రభాకరన్.

"ఇదేదో పెద్ద కుట్రలా వుంది — ఇజాబ్ ఖాన్ ను

చూసినప్పుడే అనుమానించాను నేను! అతడి చేయి వుందంటే ధ్వంసమే మరి అక్కడ....!!" టెన్షన్‌గా అన్నాడు తంగరాజా.

తర్వాత ఊపిరి బిగబట్టి లెటర్‌ను శ్రద్ధగా గది చుట్టూ తిప్పి పరిశీలిస్తూ మళ్ళీ అన్నాడు "వీళ్ళ తతంగం ఎటునుండి ఎలా సాగుతుందో అర్థం కావడం లేదు నాకు?!"

భారత — పాకిస్తాన్ బోర్డర్‌లో, వాళ్ళున్న గుడి, ఆ చుట్టుప్రక్కల కొండప్రదేశం 'ప్రొవైడ్ ఏరియా' (PROVIDE AREA) లోనికి వస్తాయి. (అంటే ఇరు దేశాల వాళ్ళు అక్కడి ప్రాంతం తమ భూభాగం లోనికే వస్తుందని వాదించుకోవడంవల్ల, అక్కడ యెక్కువ హింసాకాండ జరిగే అవకాశం ఉండటంవల్ల ఇరు దేశాల సైనికులు ఆ ప్రాంతంలో రహస్యంగా సంచరిస్తూ క్రమంగా ఆ ప్రదేశాన్ని సొంతం చేసుకోడానికి అన్ని రకాలుగా ప్రయత్నిస్తారు.)

ఆ ప్రాంతంలో యెక్కువగా కాల్పులు జరగడానికి కారణం కూడా అదే! నిజానికి అది భారత భూభాగం లోనికే వస్తుంది. కానీ పాకిస్తానీయుల కవ్వింపు చర్యల వల్ల కాల్పులలో భారత్ తప్పనిసరిగా జోక్యం చేసుకోవలసి వస్తుంది.

ఆ ప్రాంతంలో నిరంతరం భారత్ — పాకిస్తాన్ సైనికులు రహస్యంగా సంచరిస్తూనే ఉంటారు. అది ఇరు వర్గాల వారికీ తెలిసిన రహస్యం!!

"అరె! ప్రభాకర్ చూడిటు!" కంఠం పెంచి చెప్పాడు తంగరాజా. అతడి ముఖంపై ఆశ్చర్యం!

ప్రభాకరన్ దగ్గరగా వచ్చి చూశాడు. అతడి కళ్ళు

పెద్దవయ్యాయి. సన్నటి లైటర్ కాంతిలో లోపలికి కనిపిస్తున్న సొరంగ మార్గాన్ని గమనించి!!

"ఐ థింక్ ఎగ్జాల్టీ గసీడ్ బిగ్ మిస్టరీ?!" అప్రయత్నంగా ప్రభాకరన్ పెదాలు కదిలాయి.

మిస్టరీ కొద్ది కొద్దిగా విడిపోతున్న ఆనందం ఇద్దరి ముఖాల్లోనూ లీలగా గోచరిస్తూంది. ముందుకు వెళ్ళడానికి సంసిద్ధులయ్యారు ఇద్దరూ........పాకిస్తానీయులు ఆపరేషన్ను డిటెక్ట్ చేయడం ప్రాణాలతో చెలగాటం అని తెలుసు వాళ్ళకు! ప్రభాకరన్, తంగరాజు చేతిలో నుండి లైటర్ను అందుకున్నాడు.

ఇద్దరు మనుషులు పట్టే వెడల్పుగల సొరంగం క్రింద చదునయిన నేలతో ప్రయాణించడానికి సౌకర్యంగా వుంది. అది శత్రువులు దానిని క్లియర్ చేయడంవల్లనే సాధ్యపడిందని తెలుస్తూనే వుంది!

సొరంగం గోడలు వాటిపై వున్న గీతలు, నేల వాసనను బట్టి ప్రభాకరన్, అది ఎన్నో సంవత్సరాల క్రితం తొల్చబడిన అతి పురాతనమైన సొరంగం అని గ్రహించాడు. అతడు లైటర్ పట్టుకొని ముందు నడుస్తున్నాడు!

రానురాను సొరంగం పైభాగం క్రిందకు దిగిపోతూ వున్నట్టు ఉండటం గమనిస్తున్నారిద్దరూ.

6

ఆగయ్యింది—

వెడల్పు వున్నా ఎత్తు లేకపోవడంవల్ల పాకుతున్నట్టు నడవవలసి వస్తూంది. క్రింద నేలకూడా ఎగుడుదిగుడుగా ఉంది!

గంట క్రితమే లైటర్ ఆర్పేశారు. ఎక్కడినుండో

వెలుతురు మసగ్గా పడుతూంది.

అప్పటికి దాదాపు తొమ్మిది మైళ్ళు పైనే నడిచారు వాళ్ళు! మధ్యలో అక్కడక్కడా ఆగారు. మిగిలిన బ్రెడ్‌తో భోజనం కూడా పూర్తి చేశారు. కళ్ళంతా నొప్పులతో పీకుతున్నప్పటికీ, అతికష్టం మీద పళ్ళ బిగువున బాధను ఓరుస్తూ నడుస్తున్నారిద్దరూ.

ఇంతలో ముందున్న ప్రభాకరన్ ఉలిక్కిపడి బోర్లా పడుకున్నాడు. అతడి మనసు ప్రమాదం గ్రహించింది. అది చూసి తంగరాజు పక్కకు తప్పుకున్నాడు.

“ఏయ్ ఎవరది?” అంటూ ఉరుములా అరుస్తూ ఎగుడుదిగుడుగా వున్న చెట్టుదిబ్బల వెనుకనుండి, పాకిస్తాన్ సైనికుడు ముందుకు వచ్చాడు. అతని కళ్ళు పరిసరాల్ని తీక్షణంగా పరికిస్తున్నాయి! చేతిలో స్టెన్‌గన్ శత్రువులకొరకు వెతుకుతూంది.

ఊపిరి బిగబట్టి చూశాడు ప్రభాకరన్. దూరంగా ఉన్న సైనికుడు మరి కాస్త ముందుకు వచ్చాడు. కాసేపు ఆగితే అతడి కేకలకు మరికొద్దిమంది సైనికులు వచ్చిపడతారని అతడికి తెలుసు! సైనికుడు అనుమానం బలపడ్డంతో గబగబా ముందుకు దూసుకొచ్చాడు.

ప్రభాకరన్ చేతిలో గన్ నిప్పులుకక్కింది శబ్దంతో! సన్నటి కేక గొంతులోనుండి వెలువడకముందే దబ్బున క్రిందికి జారిపోయాడా సైనికుడు. ఇద్దరూ త్వరగా ముందుకు కదిలి సైనికుడి బాడీని ఓ మూలకు సర్దారు.

అదృష్టవశాత్తూ మరెవరూ వాళ్ళకు ఎదురుపడలేదు. ప్రభాకరన్‌కి అనుమానం మనసులో పీకుతోంది. మరి కొంతమంది తప్పనిసరిగా అక్కడ ఉంటారని!

మరో పదడుగులు నడిచాక దారి సాల్వ్ అయింది.

అరమైలు దూరంముందే వెలుతురు కనిపించినప్పుడే, దగ్గరలో సొరంగం అంతిమవడానికి అవకాశం వుందని గ్రహించారిద్దరూ.

దారి ప్రారంభంలో వలె ఎత్తు పెరిగింది. అటూ ఇటూ విశాలంగా ఏర్పడింది. రిలీఫ్‌గా నిట్టూర్చాడు తంగరాజా.

సొరంగ మార్గం అంతటితో అంతమయ్యింది. పైకి ఇనుపనిచ్చెన కనపడుతూంది! స్వచ్ఛమైన గాలి వస్తున్నప్పటికీ, అప్పటికే చీకట్లు ముసురుకోవడం వలన వెలుతురు తగ్గిపోతూంది.

ఈసారి నిచ్చెన బాగా ఎత్తుగా ఉంది. పైన మూత లాంటిది ఏదీ లేకుండా ఖాళీగా విశాలంగా వుంది. సొరంగ మార్గానికంతటికీ గాలి అక్కడి నుండే వస్తూంది.

ఇద్దరూ నిచ్చెన ఎక్కి పైకి చేరుకొన్నారు. పగలంతా సొరంగం లోపలే గడపడం వల్ల ఇద్దరి దుస్తులూ చెమటతో తడిసిపోయి జిడ్డుగా ఒంటికి అతుక్కొని పోయాయి. ముఖాలు నల్లగా కమిలిపోయాయి సరైన గాలిలేక.

చుట్టూ ఆకాశాన్నంటే చెట్లు వాళ్ళను చుట్టుముట్టినట్లున్నాయి! నాలుగడుగులు వేసీ వేయగానే ప్రభాకరన్ దూరంగా పొదలో కదలిక పసిగట్టాడు....!

“తంగా ...!” అంటూ త్వరత్వరగా తంగరాజాని హెచ్చరించి పక్కనున్న చెట్లలోనికి దొర్లిపోయాడు. తంగరాజా కూడా అక్కడినుండి కదిలిన వెంటనే ‘జ్జ్ జ్జ్ జ్జ్....’ మంటూ స్టెన్‌గన్ బుల్లెట్లు ఆకులతో కప్పబడిపోయి ఉన్న నేలలోనికి దూసుకొని పోయాయి.

ఆలస్యం చేయలేదు ప్రభాకరన్....మంట కనిపించిన వైపు తన గన్నుని ఓపెన్ చేసి—చటుక్కున అక్కడి నుండి తప్పుకున్నాడు!!

ఎత్తయిన చెట్టు మధ్యభాగంనుండి ఇసుకమూటలా చప్పుడు చేస్తూ పడిందొక ఆకారం. తర్వాత మరి లేవలేదు! మరో శత్రువు మరణించాడని గ్రహించాడు ప్రభాకరన్.

ఎక్కడున్నాడో అక్కడే ఉండిపోయాడు తంగరాజా. నేలమీద ఆకులెక్కువగా ఉన్నాయి! ఎండుటాకులు మరీ ఎక్కువున్నాయి. కాలుకదిపితే అవిచేసే శబ్దానికి శత్రువుల బుల్లెట్లు తన ఒంటిని జల్లెడచేయడం ఖాయమని గ్రహించి రాయిలా అక్కడే వుండిపోయాడు.

ప్రభాకరన్ ఆలోచించసాగాడు. శత్రువులు ఎంతమంది వున్నారో తెలీకుండా పోరాడ్డం కష్టమని గ్రహించాడు. బాగా ఎక్కువమంది వుంటే కొంతమందిని కోల్పోయినప్పటికీ దొమ్మీగా కలబడి తామిద్దర్నీ క్షణాల్లో మట్టుపెట్టేయగలరు!

వాళ్ళలో అతడాశించినంత ఉధృతం లేకపోవడంవల్ల - వాళ్ళ సంఖ్య తక్కువేనని అతడి కర్థం అవుతూంది!

క్రిందనున్న రాయితీసి ఎడం పక్కగా ఎత్తునుండి పడేలా విసిరాడు దూరంగా! శబ్దం అయింది....!

శత్రువుల నుండి రెస్పాన్స్ ఏమీలేదు. ప్రస్తుతం అతడున్న స్థానం సురక్షితమైందే! కదిలి దాన్ని పోగొట్టుకోవడం అతడికిష్టంలేదు. అందుకే కాసేపు ఓపికపట్టాడు.

అంతలో ఎదురుగా ఉన్న చెట్టుపైనుండి ఒక ఆకారం క్రిందికి దూకింది! అతడికి రెండు మూడు అడుగుల దూరం నుండి, వరుసగా బుల్లెట్లు పేల్చుకుంటూ మెరుపులా

పరిగా తి చీకట్లో కలిసిపోయింది. కాలిన బుల్లెట్ల పొగ చీకట్లో అస్పష్టంగా పైకిలేస్తూ వాసనను వెదజల్లుతూంది.

ప్రభాకరన్ తన గన్ను ఓపెన్ చేయలేదు. వెలుతురు ఆనిన వెంటనే తనపైకి బుల్లెట్లు వర్షంలా కురుస్తాయని ఖచ్చితంగా తెలుసతడికి!

చటుక్కున లేచి ఆకారం వెళ్ళినవైపు చురుకుగా కదిలాడు....ఆ ఆకారం చేసిన చప్పుడులో, ప్రభాకరన్ అడుగుల చప్పుడు మరుగున పడిపోయింది!

7

విశాలమైన చెట్టువెనుక దాగి నిశితంగా చూశాడు.

ఇందాక వెళ్ళిన ఆకారం మెల్లగా చెట్టెక్కుతూంది. గన్నుతో గురిపెట్టి శత్రువు పొజిషన్‌లోనికి రాగానే ఓపెన్ చేశాడు ప్రభాకరన్....శబ్దం చేస్తూ బుల్లెట్ ఎర్రని మంటనుండి దూసుకెళ్ళాయి!!

వికృతంగా అరుస్తూ క్రిందపడ్డాడు వాడు. మరు క్షణం ప్రభాకరన్ వైపు మూడుచోట్లనుండి భగభగ మండాయి స్టెన్‌గన్స్!!

బుల్లెట్లు అతడున్న చెట్టును సగానికి చీల్చేశాయి. కొన్ని అతిడి చెవుల ప్రక్కలనుండి, భుజాల ప్రక్కనుండి వెచ్చగా దూసుకొని పోయాయి....క్షణంలో ప్రభాకరన్ అక్కడినుండి కదిలి, తంగరాజు వద్దకు వచ్చిపడ్డాడు.

"ఆర్ యూ రైట్!" గొణిగాడు తంగరాజు.

"రైట్!" చుట్టూ పరికిస్తూ చెప్పాడు ప్రభాకరన్.

ఇందాక వెలుతురునుబట్టి శత్రువులు ముగ్గురున్నారని పసిగట్టాడు అతడు.

తర్వాత చెప్పాడు "తంగా! ఇటువైపు ఇద్దరూ ఫినిష్. వాళ్ళు ముగ్గురూ ఇలా వచ్చేలోపలనువ్వు తిన్నగా పోయి

అటునుండి క్రమ్ముకొనిరా!” హెచ్చరిస్తూ చెప్పాడు.

అతడి వ్యూహం అర్థంచేసికొని తంగరాజు చురుగ్గా కదిలాడు! మెరుపులా పరిగెత్తి దూరంగా వున్న చెట్ల చాటుకు పారిపోయాడు. తంగరాజు చేసిన చప్పుడుకి అతడి కూడా గన్ను గర్జించాయి...తంగరాజు క్షేమంగా అటు చివరికి చేరుకున్నట్టు ప్రభాకరన్ గ్రహించాడు.

తమను వాట్టు పెట్టలేక పోవడమేకాక తమకల్ల సహచరుల్ని పోగొట్టుకోవడం, శత్రువులకు వెర్రెత్తిందన్న విషయం చూచాయగా తెలుస్తూంది ప్రభాకరన్ కు!

చటుక్కున చిన్న రాయితీసి తంగరాజు వెళ్ళిన వైపుకి దూరంగా విసిరాడు. సిగ్నల్ అది తంగరాజుకి!

కాసేపు గడిచింది. తంగరాజు ఇందాకటి సైనికుడి మాదిరిగా, గన్ను వరుసగా పేలుస్తూ పరుగెత్తుకొంటూ చెట్లలోనికి పరుగుతీశాడు! అతడికి తెలుసు అదెంత సాహసమో!

వెంటనే దూరంగా వున్న సైనికులు ముగ్గురు. అతడి పైకి బుల్లెట్లు కుప్పించసాగారు. మెరుపులా వెలుపలికి వచ్చాడు ఆ అవకాశంకోసమే ఎదురుచూస్తున్న ప్రభాకరన్!

నిర్విరామంగా పేలుస్తున్న శత్రువుల గన్ను వెలుతురును జాగ్రత్తగా గమనిస్తూ, సూటిగా ముగ్గురివైపు కాల్పులు సాగించాడు.

సరిగ్గా ఇరవై క్షణాలపాటూ కాల్పులతో కేకలతో ఆ ప్రాంతం ప్రతిధ్వనించింది! శత్రువులు ముగ్గురు కాల్పులకు బలయ్యారు.

భారంగా ఊపిరి వదిలాడు ప్రభాకరన్. “తంగా.... తంగా!” అంటూ కొద్దిదూరం మసక చీకట్లోకి అర్చాడు.

కొద్దిక్షణాలలో "ఓకే! ఆల్ రైట్!" అంటూ తంగ రాజా చెట్ల చాటునుండి వెలుపలికి వచ్చాడు ఒగరుస్తూ.

"అందరూ అంతమయినట్టే!" చెప్పాడు తంగరాజా.

"ముం దీ ప్రాం త ం ఏమిటో తెలుసుకోవాలి!" అన్నాడు ప్రభాకరన్. గన్ను సర్దుకొని చుట్టూ పరికించ సాగాడతడు. చెట్లలోపు దాటుకుంటూ బయటికి వచ్చిన ఇద్దరూ అదిరిపడ్డారు!?

క్షణాల్లో ఆ ప్రాంతం అంతా పట్టపగలుగా మారి పోయింది ఫ్లడ్ లైట్ కాంతితల్ల....! మోచేతులు ముఖానికి అడ్డు పెట్టుకుంటూ యెదురుగా ఏముందో చూడాలని విశ్వప్రయత్నం చేయసాగారిద్దరూ.

"డోంట్ మూవ్!" కర్కశంగా వినిపించిందో కంఠం.

"ఎవరు మీరు—ఏమిటీ పోరాటం?" అదే కంఠం ప్రశ్నిస్తూంది ఇద్దర్నీ.

ప్రభాకరన్ గట్టిగా అరిచి చెప్పాడు తమ ఐడెంటిఫి కేషన్, అప్పటికే వాళ్ళిద్దరికీ అతగాహన అవసాగింది వాళ్ళు ఇండియన్ ఆర్మీ అని. రిలీఫ్ అయ్యారిద్దరూ.

లైట్ల కాంతి సగం తగ్గిపోయింది. వాటి దిశ క్రిందికి మారింది. ప్రభాకరన్, తంగరాజా కళ్ళు నులుముకొని ముందుకు చూశారు.... రెండు ట్రక్కులనిండా భారత మిలటరీ సైనికులు ఆయుధాలు ధరించి ఉన్నారు.

కాస్త ముందున్న మరో ట్రక్కులోని వ్యక్తి గట్టిగా చెప్పాడు "ఇద్దరూ గన్స్ పడేసి ముందుకు రండి!"

అతడు చెప్పినట్టే గన్స్ క్రింద వదిలేసి ముందుకు నడిచారిద్దరూ! తర్వాత తమవైపు ఆయుధాలు గురిపెట్టి లేకపోవడం గమనించారు.

మిగతా సైనికులు దిగి లైట్ వెలుగులో పాకిస్తాన్ సైనికుల మృతదేహాలను వెదుకుతున్నారు. ట్రక్కులోని వ్యక్తి క్రిందికి దిగివచ్చి "ఐడెంటిఫికేషన్ను చూపించండి!" అన్నాడు.

అతను మిలటరీ చీఫ్ కమాండర్ వినాయక్‌లాల్‌గా గుర్తించాడు ప్రభాకరన్. తమ ఐడెంటిఫికేషన్స్ తీసి చూపుతూ "ప్లీజ్....మిస్టర్ వినాయక్‌లాల్!" అన్నాడు ప్రభాకరన్.

వెంటనే ప్రభాకరన్ ముఖంలోనికి చూశాడు వినాయక్‌లాల్ తర్వాత కార్డ్స్ పరిశీలించి తృప్తిగా నిట్టూర్చాడు.

పాకిస్తానీయుల మృతదేహాలను వెనుక ట్రక్కులోనికి చేర్చిన తర్వాత చెప్పాడు ప్రభాకరన్‌తో "కమాన్ ఫ్రెండ్స్ లెట్స్ గో టు అవర్ టెంట్స్!"

వినాయక్‌లాల్ ప్రక్కనే ట్రక్కులో కూర్చున్నారిద్దరూ. సుమారు ఇరవై గజాల దూరంలో....బాగా ఎత్తుగా విశాలంగా చీకట్లో కలిసిపోయి కనిపిస్తున్న గొడౌన్స్‌ని చూశాడు ప్రభాకరన్! ఏదో అనుమానంతో అతడి కనుబొమ్మలు ముడిపడ్డాయి.

వినాయక్‌లాల్‌ని చూసి "ఏమిటవి కమాండర్?" అనడిగాడు.

చెప్పాడు వినాయక్‌లాల్ "అవి మన ఆర్మీ ఆయుధ కాగారాలు!"

మరుక్షణం ఏదో అర్థంకాగానే "మైగాడ్!" అంటూ అప్రయత్నంగా అర్చాడు ప్రభాకరన్.

"వాట్స్ ది మేటర్?!" తెల్లబోతూ చూశాడు వినాయక్‌లాల్.

8

రాత్రి తొమ్మిది దాటింది—

ప్రభాకరన్ చెప్పింది విని నిలువెల్లా కంపించిపోయాడు చీఫ్ కమాండర్ వినాయక్‌లాల్.

“మన ఆయుధ స్థావరాలు ఇంత పెద్ద ట్రాప్‌లో ఇరుక్కుపోయాయని ఇంతవరకూ మాకు తెలీకపోవడం మిక్కిలి దురదృష్టం. ఇప్పటికి ఇరవై మంది సెక్యూరిటీ గార్డులు చంపివేయబడ్డారు ఆయుధాల గొడౌన్సువద్ద! అది గొడౌన్సు స్వాధీనం చేసుకోవడానికి పాకిస్తానీయుల చిన్నపాటి దుశ్చర్యగా భావించడమే తప్పు, ఇంతదూరం ఊహించలేదు....!

....సహజంగా ఏర్పడిన ఆ సొరంగాన్ని ఆధారం చేసుకొని పాకిస్తానీయులు, మన ఆయుధ స్థావరాల లోనికి ప్రవేశించి వాటిని బ్లాస్టింగ్ చేయడానికి ప్లాను వేయడం వాళ్ళ కుత్సిత తత్వాన్ని నిరూపిస్తూంది!” అన్నాడు వినాయక్‌లాల్.

వినాయక్‌లాల్ రెస్టురూంలో వున్నారు వాళ్ళు. మరో నలుగురు ఆర్మీ ఆఫీసర్లు కూడా ఉన్నారక్కడ.

మళ్ళీ వినాయక్‌లాలే అన్నాడు “ఎనీ వే ప్రాణాలకు తెగించి ఈ రహస్యాన్ని ఛేదించిన మీ బి. ఎస్. ఎఫ్‌కు ఆర్మీ యెంతో ఋణపడి వుంది—థాంక్యూ వెరీ మచ్!” ఆఫీసర్లు ప్రభాకరన్ తంగరాజుల వంక కృతజ్ఞతా పూర్వకంగా చూశారు.

“సర్! మనం ముందు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆలోచించండి—అసలే మన ఆయుధాగారం ఎంత ప్రమాదంలో ఉందో గ్రహించారు కదా!”

ప్రభాకరన్ ముందుకు వంగి చెప్పాడు. అతడి కంఠంలో ఆదుర్దా.

"డోంట్ వర్రీ! ఈ విషయంలో ఆలస్యం చేస్తే కలిగే పర్యవసానం ఊహించగలను. ఇప్పుడే కమాండర్ జనరల్ కి కూడా ఫోను చేస్తాను!" టెన్షనుగా చెప్పాడు వినాయక్ లాల్.

తర్వాత వెనక్కి తిరిగి నలుగురు ఆఫీసర్లను ఆయుధాగారాలను పూర్తిగా చెక్ చేయమని చెప్పాడు నలుమూలలా. వాళ్ళు శల్యూట్ చేసి వెళ్ళిపోయారు.

వినాయక్ లాల్ వెంటనే ఫోను అందుకొన్నాడు. కమాండర్ జనరల్ కి రింగు చేసి జరిగినదంతా చెప్పాడు... అవతలి నుండి జనరల్ చెప్పేది శ్రద్ధగా విన్నాడు. దాదాపు పదిహేను నిమిషాల తర్వాత "ఓ కే సార్ అలాగే!" చెప్పాడు చివరగా.

ఆసక్తిగా చూస్తున్న ప్రభాకరన్, తంగరాజు వంక చూసి చెప్పాడు "ముందు పాకిస్తాన్ వాళ్ళు వచ్చే సొరంగాన్ని సీల్ చేయమంటున్నాడు జనరల్ — ఆయుధాగారాల్ని డిటెక్ట్ చేయడానికి ఎక్స్ ప్లోజివ్ నిపుణుల్ని నియమించమంటున్నాడు! ఈ పనికి దేశంలో అతి ముఖ్యులైన కొందరు ఎక్స్ ప్లోజివ్ నిపుణుల్ని డిఫెన్స్ మినిష్టరుతో మాట్లాడి పంపిస్తానంటున్నాడు."

"అలాగే చేద్దాం! నా అభిప్రాయం ప్రకారం ముందు ధాగారాల్లో కంప్యూటింగ్ డిటెక్టర్ల ద్వారా శోధించడం మంచిది. ఎక్స్ ప్లోజివ్స్ ఏమయినా అక్కడే వుంటే ఎంత ప్రమాదం వాటిల్లుతుందో ఊహించడానికే భయంగా వుంది!" అన్నాడు ప్రభాకరన్.

వినాయక్ లాల్ సాలోచనగా తల ఊపాడు....

రాత్రి పన్నెండయింది—

గొడౌన్సుకి రెండు కిలోమీటర్ల దూరంలో తాత్కాలికంగా వేసిన మిలటరీ గుడారం అది! అక్కడి ప్రదేశం అంతా, చెట్లూ చేమలూ లేని విశాలమైన బీడు భూములు ప్రాంతం కావడంతో చలిగాలి గట్టిగా విసురుతోంది.

గాలికి గుడారంలో పైన అమర్చిన తెల్లటి నాలుగు విద్యుత్ బల్బులు కొద్దిగా ఊగుతున్నాయి. ఛీఫ్ కమాండర్ వినాయక్‌లాల్‌తో పాటూ నలుగురు ఆఫీసర్లు, పద్దెనిమిదిమంది ఎక్స్‌ప్లోజివ్ నిపుణులు—ప్రభాకరన్ తంగరాజులు కూడా వున్నారు. అందరూ చలికి ఉన్నితో తయారుచేయబడిన ఓవర్ కోట్లు ధరించి వున్నారు....

వెపన్స్ గొడౌన్సులో దొరికిన రెండు టన్నుల బరువుగల మొత్తం ఎక్స్‌ప్లోజివ్స్ వున్నాయక్కడ! నోరు వెళ్ళబెట్టాడు వినాయక్‌లాల్ అవి చూసి!

డిస్‌మిసల్స్ (నిరుపయోగం) చేయబడిన ఆ ఎక్స్‌ప్లోజివ్స్ అన్నీ వాళ్ళ ఎదురుగా గుట్టలా పోయబడి వున్నాయి. ఆఫీసర్లతో పాటూ ప్రభాకరన్ కూడా నిశితంగా వాటిని పరిశీలించసాగాడు.

వాటిమీద ఎరుపురంగులో అమెరికా దేశపు పేరూ, అవి తయారైన కంపెనీకి సంబంధించిన కోడ్ నంబర్లు గుర్తులు వేయబడి వుండటం అందరూ గమనించారు!! అవన్నీ పూర్తి అధునాతనమైన ఎక్స్‌ప్లోజివ్స్!

అప్పుడు చెప్పాడు నిపుణుల బృందంలోని ఒకవ్యక్తి చల్లగా "సార్! ఇప్పుడు దొరికిన ఎక్స్‌ప్లోజివ్స్ కంటే, అతి చిన్నసైజులో వుండే అత్యంత ప్రమాదకరమైన ఎక్స్‌ప్లోజివ్స్ కూడా మన గొడౌన్సులో వున్నాయి....

వాటిని మన డిటెక్టర్స్ లీలగా కనిపెట్ట గలుగుతున్నాయి. కానీ అవి వున్న ఖచ్చితమైన స్థలాన్ని సరిగా చూపలేకపోతున్నాయి. చాలా ప్రమాదభరితమైన ఆ ఎక్స్‌ప్లోజివ్స్ అమెరికానుండి పాకిస్తాన్ లేటెస్టుగా ఇమ్‌పోర్టు చేసుకొని వుంటుందని మా అంచనా....!

నిపుణుడు చెప్పింది అర్థంకాగానే అక్కడున్న ఎక్స్‌ప్లోజివ్స్ అన్నీ ఒకేసారి పేలినట్టు అదిరిపడ్డారు అంతా!?!

శరీరం చలనాన్ని కోల్పోయినట్టు నిస్సత్తువగా చూస్తూండిపోయాడు వినాయక్‌లాల్. అతనికంటే దేశభక్తునికి నిజంగా ఇది వజ్రఘాతమే అనిపించింది ప్రభాకరన్‌కి.

"మిస్టర్ ప్రభాకర్! ప్లీజ్ టెల్ మీ ది ఐడియా.... పరిస్థితి ఎంత క్లిష్టంగా తయారయ్యిందో మీరూ విన్నారు! ఎలాగయినా మనం మన ఆయుధాల్ని, గోడౌన్స్‌ని కాపాడుకోవాలి. ఇప్పుడే ప్రైమ్ మినిస్టర్‌కి, డిఫెన్సు మినిస్టర్‌కి ఫోను చేస్తాను....

పాకిస్తానుకి ఈసారి గట్టిగా బుద్ధి చెప్పందే ఊరుకోను నేను!?" అన్నాడు ఆవేశంగా వినాయక్‌లాల్.

ప్రభాకరన్ నిపుణుడివైపు చూశాడు "సుమారు అవి ఎన్ని వున్నట్టు తెలిసింది మీ పరిశోధనలో?" అడిగాడు.

నిపుణుడు "వందపైనే వుండొచ్చు. అన్నీ హై పవర్! రిమోట్ కంట్రోల్డ్ అయ్యుంటాయని మా అంచనా. అవి వీటిలాగ టైమ్ కాడ్సుకాదు. ఖచ్చితంగా రిమోట్ కంట్రోల్డ్!" అన్నాడు.

హతాశులయ్యారు అందరూ!! రిమోట్ కంట్రోల్డ్ అంటే ఏ క్షణాన్నయినా గోడౌన్స్ మసి కావచ్చునని

అర్థమయింది వాళ్ళకు!

కొద్ది క్షణాలు ఆలోచించి వినాయక్‌లాల్ వైపు తిరిగాడు ప్రభాకరన్ "సర్! చనిపోయిన పాకిస్తానీ సైనికుల మృతదేహాలు ఎన్ని దొరికాయి మనకు...." అనడిగాడు.

రిమోట్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్లోజివ్స్ గురించి గుసగుసలుగా మాట్లాడుకొంటున్న నలుగురు ఆఫీసర్లు కూడా, అతడి ప్రశ్నకు ఆశ్చర్యపడి సంభాషణ నిలిపి వేశారు!

ప్రస్తుతం అది అసందర్భపు ప్రశ్నే అయినా, ప్రభాకరన్ మీద అప్పటికే ఏర్పడిన నమ్మకం చేత చిరాకు పడకుండా సమాధాన మిచ్చాడు వినాయక్‌లాల్ "ఆరు దేహాలు! ఏం?!" అడిగాడు మళ్ళీ.

వాళ్ళవద్ద ఏం ఆధారాలు లభించలేదని అందరికీ తెలుసు!....కాసేపు ఆగి వినాయక్‌లాల్‌తో చెప్పాడు ప్రభాకరన్ ఏం చేయాలో!"

10

మర్నాడు రాత్రి పదకొండు దాటింది—

ఆయుధ స్థావరానికి ఇరవై గజాల దూరంలో వున్న చెట్లతోపు లోపల సొరంగ మార్గం అప్పటివరకూ నిశ్శబ్దంగా వుంది. ఇంతలో బిలబిలమంటూ వెలుపలికి వచ్చారు పాతికమంది పాకిస్తానీ సోల్జర్లు!!

వాళ్ళు రాగానే అక్కడ కాపలావుండే తమ వాళ్ళ కోసం చూశారు....వాళ్ళలో కొంతమంది ముఖాలకు గాజు మాస్కులు ధరించి వున్నారు.

చీకటిలో చెట్లచాటు నుండి ఆయుధాలు ధరించిన ఆరుగురు సోల్జర్లు బయటికి వచ్చారు. పాకిస్తానీ ఆర్మీ దుస్తులు ధరించిన భారతీయ సైనికులు వాళ్ళంతా! ఆ

చీకటిలో అక్కడున్నవాళ్ళెవరి ఆకారాలు పూర్తిగా కనిపించడంలేదు!!

ముందు నిలబడివున్న మిలటరీ ఆఫీసర్ ఆరుగుర్ని చూసి తృప్తిగా తల పంకించాడు. ఉర్దూలో చెప్పాడు "మేము గొడౌన్సుకి పోయి వస్తాము ఈ రోజుతో మనందరి డ్యూటీ పూర్తవబోతుంది.... తెల్లవారు జామునే మన 'ఆపరేషను బ్లాస్టింగ్' పూర్తవుతుంది....

దీంతో ఆయుధాలన్నీ కోల్పోయిన ఇండియను ఆర్మీ, కాశ్మీర్ భూభాగాన్ని మనం స్వాధీనం చేసుకొంటుంటే నిస్సహాయంగా చూడడం తప్ప ఏమీ చేయలేని దుస్థితిలోనికి జారబోతూంది!!"

మిగతా సైనికులు ఆనందంతో గుసగుసలుగా ఏదేదో మాట్లాడుకొన్నారు ఉర్దూలో. ఉర్దూ వచ్చిన ఆరుగురు భారతీయ సైనికులు కూడా వాళ్ళతో పాటూ ఆనందాన్ని ప్రకటించారు!

ఆరుగురిని వదిలి బృందం కదిలింది గొడౌన్సువైపు.... భయంకరమైన ఎక్స్‌ప్లోజివ్స్‌ని కడుపులో దాచుకొన్న గొడౌను, ఎప్పటిలాగే ఎత్తుగా గంభీరంగా చీకట్లో కలిసిపోయి వుంది!!

• • •

ఎత్తుగా పొడవుగావున్న ఇనుపపెట్టెలు అతి పెద్దవి. దాదాపు అరవై డెబ్బై అడుగుల ఎత్తున పది కిలోమీటర్ల పొడవునా పేర్చబడి వున్నాయి ఉక్కు గోడల్లా! మసక చీకటి క్రమ్ముకొని వుందక్కడ! అవసరమైన కొన్ని ప్రదేశాల్లో చిన్న చిన్న కరెంట్ దీపాలు వెలుగుతున్నాయి.

ఆర్మీకి కావలసిన సర్వాయుధాలు సప్లయి చేయగల

భారతీయ ఆయుధ భాండాగారమది. ఏ వారు గంటల్లో మంటల్లో మునిగిపోయే ప్రమాదాన్ని ఎదుర్కొన బోతూంది....!

ఒక మనిషి మాత్రమే నడవడానికి వీలున్న సన్నటి సందు అది. పిల్లికంటే మెత్తగా అడుగులు వేస్తూ కదులుతున్నారు ప్రభాకరన్, తంగరాజు అందులో! అటూ ఇటూ ఎత్తుగా పేర్చబడిన ఇనుప పెట్టెల మధ్యనున్న సన్నటి బాటలు చాలా వున్నాయా గొడౌన్లో.

అయితే ఖచ్చితమైన అంచనా ప్రకారం మాత్రమే అక్కడ సంచరించాలి.... లేడా జరిగితే శత్రువులకు ముఖాముఖి ఎదురయ్యే ప్రమాదం వుందని తెలుసు ఇద్దరికీ!

ఇంతలో చప్పుడు వినిపించింది! ప్రక్క బాటలోనికి తప్పుకొన్నారిద్దరూ. ఇద్దరు సోల్జర్లు ఆ మార్గం గుండా వస్తున్నారు వాళ్ళు పాకిస్తాను సైనికులని స్పష్టంగా అర్ధమవుతూంది!

అంచుదగ్గర ఆగి ఏదో తడుముతున్నారు వాళ్ళు! వారిద్దరి ముఖాలకు సన్నటి గాజామాస్కులు వుండటం గమనించారు!! రెండు నిమిషాలు గడిచాయి. వాళ్ళు కదిలారు!

మరుక్షణం ముందుగా నిర్ణయించుకొన్న పథకం ప్రకారం—ప్రభాకరన్, తంగరాజు మెరుపులా వాళ్ళ పైకి లంఘించారు!

సైనికులు తత్తరపడి తమ గన్‌లు పేల్చే లోపల, ఇద్దరి చేతుల్లోనూ సైలెన్సర్స అమర్చిన రివాల్వర్లు నిశ్శబ్దంగా పేలాయి! ముఖానికి మాస్కులుండటం వల్ల అరిచే అవకాశం లేకుండా సైనికులిద్దరూ నేలకూలారు.

క్షణం కూడా ఆలస్యం చేయకుండా ఆ మాస్కులు

తొడుక్కున్నారిద్దరూ ముఖాలకు. రహస్యం అంతా వాటిలోనే వుందని తెలుస్తోంది వాళ్ళకు!?

మాస్క్ గ్లాసు పైకి తెల్లరంగులోనే కనిపిస్తున్నా ముఖానికి తొడుక్కుంటే నీలం రంగులో పరిసరాలు కనిపిస్తున్నాయి! ఇందాక సైనికులు నిలబడ్డ అంచుదగ్గర ఆగి చూశారు....!

అప్రయత్నంగా ముఖముఖాలు చూసుకొన్నారిద్దరూ! మాస్క్‌లో నుండి ఎదురుగా నీలం రంగులో కనిపిస్తున్నది చూసి!!

11

నలుపలకలుగా అరచేతి సైజులో మూడంగుళాల మందపాటి బాక్స్ ఒకటి కనిపిస్తోందక్కడ!? ఎరుపు రంగులో వుందది.

"అరె!?" ఆశ్చర్యంగా అన్నాడు ప్రభాకరన్, మాస్క్ తొలగించి. వరుసగా పేర్చబడిన పెద్ద పెద్ద ఇనుపపెట్టెలు తప్ప అంచుదగ్గర మరేం కనిపించడం లేదు!

అప్పటికే తంగరాజు కూడా మాస్క్ తొలగించి పరీక్షించాడు. ఇద్దరూ తిరిగి మాస్క్‌లు ధరించారు.... మెల్లగా అర్థమయింది వాళ్ళకు!

అత్యంత ప్రమాదభరితమైన ఆ ఎక్స్‌ప్లోజివ్స్ వాళ్ళు ధరించిన మాస్క్‌లో మాత్రమే కనిపిస్తాయి. ఆయుధాలు దాచివుంచిన ఇనుపపెట్టెను అంచుదగ్గర జాగ్రత్తగా ఎక్స్‌ప్లోజివ్ పరిమాణంలో కట్ చేసి వాటిని అమర్చారక్కడ!

మామూలుగా కళ్ళకుగానీ నిపుణుల వద్దనున్న కంప్యూటింగ్ మెషీన్సుకుగానీ, ఉనికి కొద్దిగా తెలుస్తుంది తప్ప

పూర్తిగా బయట పడలేదు!

ప్రభాకరన్ గ్లాస్ తొడుక్కొన్న తన చేతుల్ని మెల్లగా దానిపైవేసి జాగ్రత్తగా తడిమాడు....ఎక్స్ప్లోజివ్ దేని ద్వారా అంటించబడలేదు. రంధ్రంలో యిరికించబడిందంతే!

నెమ్మదిగా వేళ్ళతో కదుపుతూ అక్కడినుండి దాన్ని బయటికి తీసాడు. వీపుకు తగిలించుకొన్న బాగ్ లో పడేసుకొన్నాడు దానిని. ప్రస్తుతం దానిని పరిశీలించి చూడవలసిన అవసరంగానీ, ప్రమాదంగానీ లేదని గ్రహించాడు.

తర్వాత మిగతా మార్గాలు వెదకసాగారు ఇద్దరూ... కాసేపటికి నలుగురు సోల్జర్స్ని కనిపెట్టారు. నలుగురూ బాగా చీకటిగా వున్న ఒకచోట రంధ్రాలు చేస్తూ కనిపించారు!

కొత్తగా అక్కడ ఎక్స్ప్లోజివ్స్ని అమర్చడానికి సిద్ధమవుతున్నారు వాళ్ళు. మొదట ఇద్దరి మాదిరిగానే మాస్కులు ధరించిన వాళ్ళంతా అవి అమర్చడానికి శిక్షణ పొందారని తెలుస్తూంది.

ఇద్దరూ సడెనుగా ఎటాక్ చేసి వాళ్ళను మట్టుపెట్టడానికి నిర్ణయించుకొన్నారు. కళ్ళతో సైగ చేసుకొని కదిలారు!

తంగరాజు అటువైపునుండి తిరిగివచ్చాడు. ప్రభాకరన్ ఎదురుగావున్న సందుకి కుడివైపు తిరిగి మెరుపు వేగంతో దూసుకొని వచ్చాడు!!

సోల్జర్లు ఉలిక్కిపడి చేతిలో రంధ్రాలు చేయడానికి ఉపయోగించే మెషీన్ను క్రింద పడవేసి, స్టెన్ గన్లు ఓపెను చేశారు కంగారుగా....!

ప్రభాకరన్ నేర్పుగా కదులుతూ ముందున్న ఇద్దర్నీ కాల్చేశాడు—ఇంతలో అవతలివైపు నుండి తంగరాజా మూలుగు వినిపించింది! అప్పటికే అతడు ఒక సోల్జర్ని నేల కూల్చాడు....

ప్రభాకరన్ వెంటనే నాలుగో వ్యక్తి వెనక్కి తిరగక ముందే అతడివైపు షూట్ చేశాడు! వెనుకనున్న పెట్టెలపై వాలిపోయి క్రిందకు జారిపోయాడా సోల్జరు.

పరుగులాంటి నడకతో ప్రభాకరన్, తంగరాజాని చేరుకొన్నాడు! అప్పటికే పైకి లేచాడు తంగరాజా. "తంగా! ఆర్యూ ఓ.కే!" ప్రభాకరన్ ఆదుర్దాగా ప్రశ్నించాడు. "ఓ కే....ఓ.కే....!" అంటున్నాడు తంగరాజా. అతడి ఎడమ భుజం పైనా, ముంజేతికి క్రిందగా చివర్న బుల్లెట్లు రాసుకొని పోవడంతో అక్కడి చర్మం చీరుకొనిపోయింది.

షెన్‌గన్స్ పేలిన శబ్దానికి మిగతా సోల్జర్లు అక్కడికి వచ్చే అవకాశం వుంది! కాబట్టి ఇద్దరూ చచ్చిపడున్న సోల్జర్ల దగ్గరనుండి ఎక్స్‌ప్లోజివ్స్ అన్నీ తీసుకొని, చకచకా కదిలి ఒక బాటలో నుండి మరో బాటలోనికి మారుతూ దూరంగా వెళ్ళారు....

రక్తంతో తంగరాజా చేతిదగ్గర చొక్కా తడిసి పోతూంది! వెంటనే ప్రభాకరన్ బాగ్‌లోనుండి వేస్ట్‌గా వున్న క్లాత్ వెదికి త్వరగా తీసి చింపి, తంగరాజా చేతిపై రెండుచోట్లా బలంగా కట్టుకట్టాడు.

చేయి నొప్పిగావున్నా స్వాధీనంలోనే ఉండడంతో ఇద్దరూ సంతోషించారు. మిగతా సోల్జర్ల అంతు చూడడానికి—ఎక్స్‌ప్లోజివ్స్ పూర్తిగా తొలగించడానికి కదిలారిద్దరూ....గొడౌన్లో మరోవైపు నుండి యోధులైన

ఆర్మీ ఆఫీసర్లు దాదాపు పాతికమంది అదే పనిలో వున్నారు....

12

తెల్లవారుజామున నాలుగు దాటింది—

భారతదేశం పతాక గుర్తు వున్న ఆర్మీ హెలికాప్టర్ ప్రొపెల్లర్ చేసే శబ్దంతో బరువుగా పైకి లేచింది! హెలికాప్టర్ క్రిందిభాగంలో తెల్లటి లైటు అర్చి వేయబడివుంది.

మొత్తం నలుగురు కూర్చున్నారు అందులో. పైలట్ కాకుండా ఇద్దరు ఆర్మీ ఆఫీసర్లు, ప్రభాకరన్ వున్నారు! బయలుదేరిన పదిహేను నిమిషాలలోనే క్రమంగా ఆయుధ పాతరాల్ని దాటి రెండు మైళ్ళు ముందుకు వచ్చేసింది హెలికాప్టర్! అది ప్రయాణించే మార్గం సొరంగం వున్న ప్రదేశంగుండా సాగుతూంది.

అంతక్రితమే గొడౌన్లోకి ప్రవేశించిన పాతికమంది పాకిస్తానీ సోల్జరు, చనిపోగా మిగిలిన వాళ్ళు మిలటరీ స్వాధీనంలోనికి తీసుకోబడ్డారు.

ఎగురుతున్న హెలికాప్టర్లోనుండి ప్రభాకరన్, బాగ్లోనుండి గొడౌన్లో సేకరించిన ఎక్స్ప్లోజివ్స్ తీసి సూటిగా సొరంగం వున్న నేల పొడవునా వరుసగా పడవేస్తూ పోసాగాడు....

అరగంట ప్రయాణం పూర్తయ్యేసరికి రాతి గుడి దగ్గరకు వచ్చేసింది హెలికాప్టర్! ప్రభాకరన్ క్రిందికి చూశాడు....ఐదారు ట్రక్కులవరకూ ఆగి ఉన్నాయి క్రింద!!

హెలికాప్టర్ కేవలం దగ్గరలోనే ఎగురుతూండడం వల్ల క్రింద పాకిస్తానీ సోల్జర్లు చాలామంది ఉండడం కన

బడుతూంది. ఇజాక్ ఖాన్ కూడా అక్కడ వుండడం లీలగా గమనించాడు ప్రభాకరన్! అప్పటికే వాళ్ళందరూ తలలు పైకెత్తి పరిశీలిస్తున్నారు. వాళ్ళకేమీ అర్థం కావడం లేదు...!?

ప్రభాకరన్ ప్రక్కనున్న ఆఫీసరు హెచ్చరించాడతడిని "మిస్టర్ ప్రభాకర్! 'ప్లీజ్ ఫినిష్ ది వర్క్. వాళ్ళు మనల్ని గమనిస్తున్నారు. చాలా ప్రమాదం!!"

ప్రభాకరన్ తల పంకించి బాగ్ లో మిగిలిన ఎక్స్ప్లోజివ్స్ ని గుడికి అతి సమీపంలో పడేశాడు.... అది చిన్న వస్తువు కావడంతో అంత దూరాన ఉన్న వాళ్ళు అది గమనించే అవకాశం లేదు.

క్రమంగా హెలికాప్టర్ పైకి లేచింది. బాగా పైకి వెళ్ళిపోయింది! క్రిందనున్న వాళ్ళకు అది అతి చిన్నదిగా కనిపించసాగింది.

సరిగ్గా అప్పటికి క్రింద—

ఇజాక్ ఖాన్ ఎక్స్ప్లోజివ్స్ రిమోట్ కంట్రోల్డ్ నిపుణుల్ని బ్లాస్టింగ్ చేయడానికి, ఆర్డర్ రిలీజ్ చేశాడు. ఒకటి.... రెండు.... మూడు నాలుగు.... ఐదు.... ఆరు... ఏడు, సరిగ్గా ఏడు సెకన్లు గడిచాయి!!!

అక్కడి భూభాగాన్నంతా వణికిస్తూ ప్రభాకరన్ పడవేసిన ఎక్స్ప్లోజివ్స్ పేలి, మంటల్ని తాటి ప్రమాణం ఎదజల్లాయి!! రాతి గుడి, అక్కడి పాకిస్తానీయులు నామరూపాలు లేకుండా మట్టిలో కలిసిపోయారు.

సొరంగం కొంత వెళ్ళెలుగా విరిగిన మట్టిలో కూరుకొనిపోగా మరికొంత ఓపెన్ గా కనిపిస్తూంది మంటలు ఇంకా మండుతూనే ఉన్నాయి....

— అయిపోయింది —